

# కమ్మజన సేవా సమితి
# గ్రామీణ కమ్మ విద్యార్ధినుల వసతి గృహము
### లాభాపేక్ష లేని సంస్థ


డోరు నెం.14-14, వార్డు-3, కుందుల రోడ్డు,
బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006
ఆఫీసు ల్యాండ్‌లైన్ నెం.0863-2355471, 2260666,
సెల్ నెం.9908702222


విద్యార్థిని ఫోటో


Website : www.kammajanasevasamithi.com


## ప్రవేశ దరఖాస్తు


E-mail : kjss.office@gmail.com


1 ఎ) విద్యార్థిని పేరు : (ఇంటి పేరు) .................................... (పేరు) ..........................................................................

బి) కులము : .................................................... సి) మతము : .........................................................

డి) తండ్రి : ఉన్నారు / లేరు తల్లి : ఉన్నారు / లేరు

ఇ) చదవబోవు తరగతి (2026-27) : ........................................................................................................

యఫ్) చదవబోవు కళాశాల పేరు మరియు పూర్తి చిరునామా : ....................................................................

జి) ఈ-మెయిల్ ఐడి : ....................................................................................................................

హెచ్) వసతి గృహముల పూర్వ విద్యార్థిని అయినచో వివరములు :

సంవత్సరము ........................ రూము నెం. ........................ హాస్టల్ క్యూఆర్ ఐడి నెం.: ..........................................

ఐ) గత పరీక్షలలో వచ్చిన మార్కుల వివరములు : 10వ తరగతి .................... %, ఇంటర్ మార్కులు .................... %,

బి.టెక్ (లేదా) డిగ్రీ మార్కులు / జి.పి.ఎ I, II, III ........................ %, EAMCET / ECET / ICET ర్యాంకు ........................

2. ఎ) తండ్రి పేరు : ..............................................., వృత్తి ........................, ఫోన్ నెం. ................................

బి) తల్లి పేరు : ..............................................., వృత్తి ........................, ఫోన్ నెం. ................................

సి) సంరక్షకుని పేరు : ..............................................., సంబంధం ........................ వృత్తి : .............................

(తల్లి / తండ్రి లేని వారు మాత్రమే వ్రాయాలి)

ఇ) ఆస్తి వివరములు : పొలము : ............................... ఇల్లు ............................... వాహనము ...............................

3) ప్రస్తుత చిరునామా శాశ్వత చిరునామా

| ప్రస్తుత చిరునామా | శాశ్వత చిరునామా |
|---|---|
| ......................................................................... | ......................................................................... |
| ......................................................................... | ......................................................................... |
| ......................................................................... | ......................................................................... |
| ఫోన్ నెం. ............................................................ | ఫోన్ నెం. ............................................................ |

4) విద్యార్థిని / తండ్రి / తల్లి / సంరక్షకుని డిక్లరేషన్ : పైన తెలియపరచిన వివరములు యదార్ధమైనవి.

**తండ్రి / తల్లి సంతకము** **సంరక్షకుని సంతకము** **విద్యార్థిని సంతకము**

**దరఖాస్తులో జత చేయవలసినవి :**

1) విద్యార్థిని ఫోటో–1 అప్లికేషన్ పై, తల్లిదండ్రుల ఫోటో–1 లేదా సంరక్షకుని ఫోటో–1 నియమ నిబంధనలు అంటించవలయును.

2) విద్యార్థిని 10వ తరగతి నుండి ప్రస్తుత విద్యా సంవత్సరము వరకు అన్ని మార్కుల సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీ జతచేయవలెను.

3) విద్యార్థిని మరియు తల్లిదండ్రుల, సంరక్షకుల రేషన్‌కార్డు మరియు ఆధార్‌కార్డు, నివాస ధృవీకరణ పత్రము, పొలము పాస్‌బుక్ జిరాక్స్ జతపరచవలయును.

**సమితి దాతలకు విజ్ఞప్తి :**

1) విద్యార్థినులకు మార్కుల ప్రాతిపదికపై హాస్టల్ ప్రవేశము కల్పించబడును. కనుక దయచేసి 75% కన్నా తక్కువ మార్కులు వచ్చిన వారు సమితి దాతలు దగ్గర నుండి సిఫార్సు లెటరు తెచ్చిన యెడల వారికి వసతిగృహములో ప్రవేశము కల్పించబడును.

................................................................ చదువుచున్న విద్యార్థి ................................................................

తండ్రి / తల్లి ........................................................... అడ్రస్సు ...........................................................................

ముందు తరగతులలో 75 శాతముకన్న తక్కువ మార్కులతో ప్రతిభ చూపించి ఈ కమ్మజన సేవా సమితి విద్యార్థినుల హాస్టల్‌లో ప్రవేశము కొరకు చేసుకుంటున్న దరఖాస్తును కూలంకషముగా పరిశీలించి, సిఫారసు చేయడమైనది.

1) కమ్మజన సేవా సమితి దాత సంతకము ...........................
పేరు .......................................................................
చిరునామా ..............................................................
ఫోన్ నెం. ...............................................................
(విరాళం మొత్తము ......................................................)

2) కమ్మజన సేవా సమితి దాత సంతకము .......................
పేరు .......................................................................
చిరునామా ..............................................................
ఫోన్ నెం. ...............................................................
(విరాళం మొత్తము ......................................................)

---

## ఆఫీసు నిమిత్తం మాత్రమే

విరాళము రశీదు నెం. ................................ తేది : .......................................... రూ. ..........................................

వసతిగృహములో చేరిన తేది : ............................... బ్లాకు పేరు : ............................... రూము నెం.: ...............................

**వార్డెన్ సంతకం** **మేనేజర్ సంతకం** **గౌ॥ అధ్యక్షుల సంతకము** **గౌ॥ కార్యదర్శి సంతకము**



# కమ్మజన సేవా సమితి

డోరు నెం.14-14, వార్డు-3, కుందుల రోడ్డు,
బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522 006.
ఆఫీసు ల్యాండ్‌లైన్ నెం.0863-2355471, 2260666,
సెల్ నెం.9908702222
Website : www.kammajanasevasamithi.com
E-mail : kjss.office@gmail.com

తల్లిదండ్రుల / సంరక్షకుల ఫోటోలు

## విద్యార్థినుల కొరకు కమ్మజన సేవా సమితి పాలకవర్గం కల్పించిన సౌకర్యాలు

### పాలకవర్గం :

1) శ్రీ నూతక్కి రామకృష్ణ ప్రసాద్, లైఫ్‌టైమ్ ఛైర్మన్ మరియు గుడ్‌విల్ అంబాసిడర్

2) శ్రీ చల్లా రాజేంద్రప్రసాద్, కమ్మ జనోర్ధాక స్ఫూర్తి ప్రధాత, మహారాజ పోషకులు

3) శ్రీ మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, అధ్యక్షులు, సెల్ నెం.94419 44555

4) శ్రీ చుక్కపల్లి రమేష్, ఉపాధ్యక్షులు, సెల్ నెం.92469 00000

5) శ్రీ మాదల రత్నగిరిబాబు, ఉపాధ్యక్షులు, సెల్ నెం.93941 59172

6) శ్రీ కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, కార్యదర్శి, సెల్ నెం.99896 79999

7) శ్రీ కావూరి రవిచంద్ర, కోశాధికారి, సెల్ నెం.98853 95559

8) శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి, సెల్ నెం.98481 39111

9) శ్రీ ఘంటా పున్నారావు, సంయుక్త కార్యదర్శి, సెల్ నెం.76808 34999

10) శ్రీ వడ్లమూడి శివరామకృష్ణయ్య,పాలకవర్గ సభ్యులు, సెల్ నెం.94402 60479

11) శ్రీ కొండబోలు కృష్ణ ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, సెల్ నెం.98486 60848

12) శ్రీ కరణం పట్టాభిసీతారామారావు, పాలకవర్గ సభ్యులు, సెల్ నెం.98854 57375

13) శ్రీ మర్రిపూడి సీతారామయ్య, పాలకవర్గ సభ్యులు, సెల్ నెం.94403 07512

14) శ్రీ సామినేని కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు, సెల్ నెం.98481 43721

15) శ్రీ వంకాయలపాటి బలరామకృష్ణయ్య, గౌరవ సలహాదారు, సెల్ నెం.99123 40161

16) శ్రీ గోరంట్ల పున్నయ్య చౌదరి, ప్రత్యేక అహ్వానితులు, సెల్ నెం.97055 66731

17) శ్రీ పెద్ది సాంబశివవరావు, ప్రత్యేక ఆహ్వానితులు, సెల్ నెం.98484 30913

గౌరవ దాతలు మరియు సభ్యులందరూ సహాయ సహకారాలతో కమ్మజన సేవా సమితి వసతిగృహం అభివృద్ధి చేయగలిగాము. మన వసతి గృహానికి 80జి, 12ఎఎ, సి.యస్.ఆర్, యఫ్.సి.ఆర్.ఎ, జి.యస్.టి. సర్టిఫికేట్లు కలవు. విరాళము ఇచ్చిన దాతలకు 80జి ఎగ్జమ్షన్ కలదు.

1) మీ అమ్మాయి మీ ఇంటికి దూరంగా వున్నప్పటికీ ఆమె ఆలనా, పాలనా చూచుకునే వార్డెన్ ఇక్కడ వుంటారు. మీ అమ్మాయి బాగోగులను వార్డెన్ ద్వారా తెలుసుకోవచ్చును.

2) హాస్టల్‌లో విద్యాపరమైన అన్ని అవసరాలకు (ఆన్‌లైన్ పరీక్షలకు సంబంధించి కూడా) ఇక్కడ కంప్యూటర్లు విద్యార్థినులకు అందుబాటులో వున్నాయి. వీటిని సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వినియోగించుకోవచ్చును. సెలవుదినాలలో ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వినియోగించుకోవచ్చు.

3) అందరు విద్యార్థినులకు ఆడిటోరియంలో ఎల్.ఇ.డి. స్క్రీన్ ద్వారా ప్రతి ఆదివారం ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు, కోర్సులకు సంబంధించిన ప్రోగ్రామ్స్ కూడా డిస్‌ప్లే చేయబడతాయి. ఫంక్షన్స్ ప్రోగ్రామ్స్ ప్రదర్శించబడతాయి.

4) 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది విద్యార్థినులకు ఏదైనా కోచింగ్ అవసరమయినచో కమ్మజన సేవా సమితి ద్వారా ఏర్పాటు చేయబడును. అందువలన సమయం, డబ్బు ఆదా అవుతాయి. మరియు రక్షణ, భద్రత సమకూరుతాయి.

5) విద్యార్థినులకు ఇంటర్ నుండి పి.జి వారికి 'ఉత్తమ విద్యార్థిని' అవార్డు ఇవ్వబడును.

6) తల్లిదండ్రులు ఇరువురూ కోల్పోయిన విద్యార్థినులకు ఉచితముగా వసతి కల్పించబడును. తల్లిదండ్రులలో ఒకరిని కోల్పోయిన వారికి మరియు పాక్షిక అంగవైకల్యం కలిగిన విద్యార్థినులకు హాస్టల్‌లో ఉచితముగా వసతి సదుపాయం, వారి పేదరికం ఆధారముగా పాలకవర్గం వారి అనుమతి మేరకు హాస్టల్‌లో ప్రవేశము కల్పించబడును.

7) ప్రతిభా మరియు పేద విద్యార్థినులకు విద్యాలోన్లు మరియు స్కాలర్‌షిప్‌లు ద్వారా ఆర్థిక సహాయం ఏర్పాటు చేయబడుతుంది.

8) తల్లిగాని, తండ్రి గాని, ఇద్దరూ గాని లేని ప్రతిభగల నిరుపేద విద్యార్థినులకు హాస్టల్ విరాళము చెల్లించి చదివించగల దాతలు ఉన్నారు.

9) కాకతీయ అన్నసత్రం, శ్రీశైలం నుండి కానీ, కె.యల్.పి. నుండి కానీ లేదా ఇతర సంస్థలు / వ్యక్తులు నుండి గాని ఉపకార వేతనాలు పొందిన వారు హాస్టల్ నుండి పొందుటకు అనర్హులు.

10) ఆన్‌లైన్ అప్లికేషన్స్, ప్రాజెక్టు వర్క్‌లకు సంబంధించిన స్కానింగ్, జిరాక్స్, ప్రింట్, రోజువారీ వస్తువులు అవుట్ సౌకర్యం తక్కువ ధరలకే సేవా సమితి ద్వారా ఏర్పాటు చేయబడింది.

11) లాప్‌టాప్ ఉన్నవారికి ఉచితముగా వైఫై, ఇంటర్‌నెట్ 24 గంటలు, ల్యాప్‌టాప్ సర్వీసు ఏర్పాటు చేయబడుతుంది. బేసిక్ కోర్సులు ఉచితముగా నేర్పించబడును.

12) హాస్టల్‌లో అన్ని వసతులతో కూడిన డిజిటల్ గ్రంథాలయం అందుబాటులో ఉన్నది.

13) బస్సు సౌకర్యం లేని కాలేజీలకు సమితి తరపున జె.కె.సి., విజ్ఞాన్ నిరులా కాలేజీకి వెళ్ళు విద్యార్థినులకు బస్సు ఏర్పాటు చేయటమైనది. వేరే కాలేజీలకు కూడా పాలకవర్గం నిర్ణయం మేరకు వెసులుబాటు కల్పిస్తారు.

14) విద్యార్థినులు కాలేజీలకు, కోచింగ్ క్లాసులకు, ఇంటికి వెళ్ళిరావటానికి సంబంధించిన వివరాలు క్యూఆర్ కోడ్ ద్వారా రికార్డు ఏర్పాటు చేయటమైనది.

15) విద్యార్థినులకు కావలసిన ఇండోర్ గేమ్స్, ఆట వస్తువులు అందుబాటులో వుంచడమైనది.

16) విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఆదివారం సాయంత్రం హోమియోపతి డాక్టరుగారిని నియమించటం జరిగింది. ఇద్దరు నర్సింగ్ వారు కూడా వుంటారు.

17) హాస్టల్‌లో 32 సి.సి. కెమేరాలతో విద్యార్థినుల దినచర్య, కార్యాలయంలో ప్రతిరోజు సాయంత్రం మానిటర్ ద్వారా పర్యవేక్షించబడుతుంది.

18) విద్యార్థినుల ఆరోగ్యం కొరకు జిమ్ ఏర్పాటు చేయడమైనది.

19) విద్యార్థినులకు వసతిగృహములో భోజనం మరియు వసతి సదుపాయము కొరకు విరాళము రూపములో కట్టించుకోవటం జరుగుతుంది.

20) వసతిగృహములో విద్యార్థినులకు కావాల్సిన వస్తువులు 20-50% తక్కువ రేటుతో అన్నీ కొన్న రేటుకే ఎటువంటి లాభాపేక్ష లేకుండా క్యాంటీన్ నందు అందుబాటులోకి తేవటమైనది.

21) ప్రవేశ దరఖాస్తులు హాస్టల్ వెబ్‌సైట్ మరియు కార్యాలయము ద్వారా కూడా విద్యార్థినులు పొందవచ్చును.

22) వసతిగృహం పూర్వ విద్యార్థిని అయినచో వారికి వచ్చిన మార్కులకు 10% అదనముగా కలుపబడును.

## విద్యార్థినులు హాస్టల్‌లో పాటించవలసిన నియమ నిబంధనలు :

1) కాలేజి యాజమాన్యం అవసరమని చెప్పిన యెడల మాత్రమే విద్యార్థినులకు సెల్‌ఫోన్ అనుమతించబడును. వారి వారి కాలేజీ అవసరాలకు మాత్రమే సెల్‌ఫోన్ వాడవలసి వుంటుంది. రాత్రి 9-00 గంటలకు సెల్‌ఫోన్లు వార్డెన్ గారికి అప్పగించవలసి వుంటుంది.

2) సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్ దుర్వినియోగం చేసినచో విరాళము తిరిగి ఇవ్వకుండా హాస్టల్ ఖాళీ చేసి వెళ్ళవలసి వుంటుంది. సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్, ఎలక్ట్రానిక్ ఐటమ్స్ చదువు పరముగా మాత్రమే వాడుకోవాలి. విద్యార్థినులు వారి ఈ-మెయిల్, ఫేస్‌బుక్, వాట్సాప్, స్నాప్‌చాట్, లింక్‌డిన్, ఇన్‌స్టా చిరునామాలు ఇతరులకు ఇవ్వడంలో అప్రమత్తంగా వుండాలి.

3) బయట కోచింగ్ క్లాసులకు వెళ్ళదలచినవారు తప్పనిసరిగా అధ్యక్షులు లేదా కార్యదర్శి గారి అనుమతి తీసుకొనవలెను.

4) ఇంటికి వెళ్ళుటకు అనుమతి కావలసిన వారు అప్లికేషన్‌లో ఇచ్చిన (తల్లిదండ్రుల / సంరక్షకుల) ఫోన్ నెంబరు నుండి మాత్రమే ఫోన్ చేయించి, అనుమతి తీసుకొని వెళ్ళవలెను. ఇంటికి వెళ్ళవలసిన ప్రతిసారి యజమాన్యం నిర్ణయించిన వారిచే మాత్రమే అనుమతి తీసుకొని వెళ్ళవలయును. ఇంటికి వెళ్ళిన పిదప వార్డెన్‌కి తల్లితో గాని, తండ్రితోగాని ఫోన్ చేయించవలెను. అదే సమయంలో విద్యార్థిని కూడా ఫోన్లో మాట్లాడవలెయును.

5) ఇంటికి అనుమతి నెలకు ఒక్కసారి మాత్రమే వార్డెన్ గారి నుండి అనుమతి ఇవ్వబడును. అనుమతిని దుర్వినియోగం చేసిన యెడల విరాళము తిరిగి ఇవ్వకుండా హాస్టల్ నుండి పంపించి వేయబడుదురు. అత్యవసర పరిస్థితులలో మాత్రం కుటుంబ సభ్యులు వచ్చినచో ఇంటికి పంపుటకు అవకాశం కలదు.

6) ఇంటికి అనుమతి మీద వెళ్ళేవారు కాలేజి నుండి కాక, హాస్టలు నుండి మాత్రమే వెళ్ళవలయును. మరలా ఇంటి నుండి హాస్టల్‌కు వచ్చిన పిదపనే కాలేజీకి వెళ్ళవలసి వుంటుంది.

7) సెలవులు ముగించుకొని ఇంటి నుండి బయలుదేరే ముందు బయలుదేరుతున్న తేదీ మరియు సమయం వారి తల్లిదండ్రులతో వ్రాయించి, సంతకం పెట్టించుకుని దానిని హాస్టల్ సెక్యూరిటీ వద్ద చూపించిన వారికి మాత్రమే హాస్టల్ లోపలకు అనుమతి లభించును.

8) విద్యార్థినులు తల్లిదండ్రులను గానీ, స్నేహితులను గాని, బంధువులను గాని వారి గదులకు తీసుకుని వెళ్ళరాదు. ఏర్పాటు చేసిన ఆడిటోరియంలో మాట్లాడి పంపించవలెను.

9) విద్యార్థినులు రూములలో తమ వస్తువులు, ఫోన్లు, లాప్‌టాప్‌లు, నగదు జాగ్రత్త పరచుకోవాలి. అవి పోయిన యెడల వార్డెన్స్‌కి మరియు పాలకవర్గానికి ఎటువంటి సంబంధము లేదు.

10) విద్యార్థినులు తమకు కేటాయించిన బెడ్ మరియు ప్రదేశమును ప్రతిరోజు శుభ్రపరచుకొనవలెను. తలుపులు, గోడల పై వ్రాతలు, మరకలు ఉన్నచో ఆ మంచం వారే బాధ్యత వహించవలెను.

11) బాత్‌రూమ్స్‌లో, టాయ్‌లెట్స్‌లో, వాష్‌బేసిన్‌లో నీళ్ళ కుళాయిలను వదిలివేయరాదు. నీళ్ళు వృధా చేయరాదు.

12) డైనింగ్ హాల్‌కు వెళ్ళే సమయంలో గాని, కాలేజీకి వెళ్ళే సమయంలో గాని లైట్లు, ఫ్యాన్లు ఆపివేయవలెను. రాత్రి గం.10-30 ని॥లకు లైట్లు ఆపివేయవలెను. ఆ తరువాత చదువుకోవలసి వచ్చిన యెడల కారిడార్‌లో గాని, సీనియర్ బ్లాకులో గాని, రీడింగ్ రూమ్‌లో గాని కూర్చొని చదువుకొనవలసి వుంటుంది. భోజనశాలలో ఆహారము వృధా చేయరాదు. బయటి తినుబండారాలు రూమ్స్‌కి తీసుకువెళ్ళరాదు. పండ్లు, ఇంటి వద్ద వండినవి మాత్రమే అనుమతింప బడతాయి. రూమ్స్‌లో ఎలాంటి వంటలు చేయరాదు. డైనింగ్ హాలుకు వెళ్ళునప్పుడు వార్డెన్ సూచించిన నిబంధనలను పాటించవలెను.

13) హాస్టల్ పరిసరాలను పరిశుభ్రముగా వుంచవలెను.

14) డోనార్స్‌ని, కమిటీ మెంబర్స్‌ని, వార్డెన్స్‌ని, ఇతర పెద్దలను మరియు మీ తోటివారిని గౌరవించడం మీ వినయ విధేయతలకు నిదర్శనం.

15) మీటింగులు జరిగే సమయంలో నిశ్శబ్దంను పాటించవలెను.

16) అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదు.

17) తమ తమ కాలేజీలకు కాలేజీ బస్సులోనే వెళ్ళి రావలయును. ఏ ఇతర వాహనములో కాలేజీకి వెళ్ళుటకు గాని, కాలేజీ నుండి వచ్చుటకు గాని అనుమతింపబడదు (కనుక 5 నిమిషాలు ముందు నుండే కాలేజీ బస్సు కొరకు నిరీక్షించాలి).

18) కౌన్సిలింగ్ ద్వారా వెనుకబడిన విద్యార్థినుల వృద్ధికి ప్రయత్నించడానికి గాను ప్రతి విద్యార్థిని తమ తమ ప్రతి సెమిస్టరు మిడ్‌టర్మ్, ఫైనల్ మార్కులు లేదా గ్రేడ్ కార్డుల కాపీలను యాజమాన్యానికి తప్పనిసరిగా సమర్పించవలసి వుంటుంది.

19) వసతి గృహములో విద్యార్థినులు యీ క్రింది తెలిపిన సమయ పాలన పాటించవలెను. (ప్రతి విద్యార్థిని ఉదయం 5 గంటలకు ముందుగా నిద్రలేవాలి).

20) ఫేక్ మార్కు పెట్టినవారికి ప్రవేశము లేదు.

21) హాస్టల్‌ను ఖాళీ చేయాలనుకునే విద్యార్థినులు అవసరమైన లాంచనాలు / సలహాల కోసం వార్డెన్‌ను కలవాలి. వ్రాతపూర్వక డాక్యుమెంటేషన్‌తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు మరియు కార్యాలయం అనుమతి తప్పనిసరి.

22) విద్యార్థునులు బిగ్గరగా పాడటం, బిగ్గరగా సంగీతం ప్లే చేయడం, అరవడం లేదా తమ గదుల్లో చదువుకొనే వారి దృష్టిని మరల్చే అవకాశం ఉన్న ఏదైనా శబ్దం చేయకూడదని కోరడమైనది.

23) హాస్టల్ ఆస్తికి ఏదైనా నష్టం / విధ్వంసం జరిగితే గది / బ్లాక్‌లో నివసించే వారిపై జరిమానాతో పాటు క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకోబడతాయి.

24) నోటీసు బోర్డులపై ప్రదర్శించబడిన అన్ని సూచనలు / నోటీసులను అందరూ విద్యార్థినులు చదివినట్లుగా భావిస్తారు మరియు అటువంటి సూచనలు మరియు నోటీసులను పాటించనందుకు సాకులు అంగీకరించబడవు. తాజా సమాచారం / ఆదేశాలను తెలుసుకోవడానికి విద్యార్థినులు ప్రతిరోజూ నోటీసు బోర్డును చూడడాలని సూచించడమైనది.

25) హాస్టల్‌లో ఏ సందర్భంలోనైనా గదుల్లో, కారిడార్‌లో లేదా హాస్టల్ ప్రాంగణంలో ఎక్కడైనా ఎవరూ పార్టీలు చేసుకోకూడదు.

26) హాస్టల్ విద్యార్థునులందరూ తమకు లేదా తమ రూమ్-మేట్స్/ పొరుగువారికి సంబంధించిన ఏవైనా క్రమశిక్షణా విషయాలు లేదా సమస్యలను నేరుగా వార్డెన్‌కు నివేదించాలి.

27) ప్రత్యేక వస్తువుల విషయంలో తప్ప ఆహార పరిమాణం అపరిమితంగా ఉంటుంది.

28) మెస్ కమిటీ సభ్యులు కాకుండా ఇతర విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మెస్ యొక్క వంట గది లేదా స్టోర్ రూమ్‌లోకి ప్రవేశించడానికి అనుమతి లేదు.

29) కప్పు, ప్లేట్, వ్యర్థ ఆహారాన్ని నియమించబడిన డబ్బాలలో వదిలివేయాలి.

30) మెస్ సమయాలు : విద్యార్థినులందరూ ఈ క్రింది విధంగా మెస్ సమయాలను పాటించాలి.

పాలు, బొప్పాయి, కీర, కోడిగ్రుడ్డు మరియు అల్పాహారం: ఉదయం 6.00 నుండి 8.30వరకు

భోజనం : మధ్యాహ్నం 12.30 నుండి 2.00 వరకు

పాలు మరియు స్నాక్స్ : సాయంత్రం 4.00 నుండి 6.00 వరకు

భోజనం : రాత్రి 7.00 నుండి 8.30 వరకు

ఏదైనా కారణం చేత తరగతుల సమయం మారితే, దానికి లోబడి ఉంటుంది.

31) ర్యాగింగ్ : క్యాంపస్ లోపల మరియు వెలుపల ఏ రూపంలోనైనా ర్యాగింగ్ నిషేధించబడింది. ర్యాగింగ్‌కు పాల్పడే

వారి పై కఠిన చర్యలు తీసుకుంటారు. హాస్టల్ నుండి సస్పెన్షన్ మరియు ఉపసంహరణ వెంటనే తీసుకోవలసిన చర్యలలో ఒకటి. 1983 విద్యా చట్టం ప్రకారం ర్యాగింగ్‌కు ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష విధించవచ్చు. సుప్రీంకోర్టు కూడా ర్యాగింగ్‌ను క్రిమినల్ నేరంగా నిర్వచించింది.

ర్యాగింగ్ విషయంలో వార్డెన్ లేదా కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.

32) తల్లి, తండ్రి లో ఎవరైన ఒకరిని కోల్పోయిన విద్యార్థిని సంరక్షకుని ఫోటోను అప్లికేషన్‌లో యాడ్ చేసుకోవచ్చును. వారు వచ్చి అప్లికేషన్‌లో సంతకం చేయాలి.

33) న్యూ బ్లాక్ మరియు జెకెసి కాలేజీ విద్యార్థినులకు రూ. 29,000/–లు, సీనియర్ బ్లాక్, జూనియర్ బ్లాక్ విద్యార్థినులకు రూ. 27,000/–లు విద్యార్థినుల అందరూ విరాళము దాతలు, శ్రేయోభిలాషులు ఇచ్చిన మేరకు తీసుకొనబడును.

34) కమ్మజన సేవా సమితి బైలాను అనుసరించి హాస్టల్ నిర్వహణ జరుగును.

## విద్యార్థినుల తల్లిదండ్రుల /సంరక్షకుల బాధ్యతలు

మీ కుమార్తెను సురక్షితమైన కమ్మజన సేవా సమితి నిర్వహించే హాస్టల్‌లో చేర్చదలచినందుకు అభినందనలు. విద్యార్థినులు బాగా చదువుకొని జీవితంలో రాణించడానికి కావలసిన అన్ని సౌకర్యాలను పాలకవర్గం కల్పిస్తుంది. అందుకు విద్యార్థినులతో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించడగానికి వీలవుతుంది.

1) వార్డెన్ ఫోన్ నెంబరు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తప్పకుండా దగ్గర ఉంచుకోవలయును.

2) తమ అమ్మాయి ఉండే బ్లాకు నెంబరు, రూము నెంబరు ఖచ్చితంగా తెలుసుకొని ఉండాలి. వార్డెన్‌తో మాట్లాడవలసి వచ్చినప్పుడు ఆ సమాచారం చాలా అవవసరం.

3) మీరు హాస్టల్ కోసం పెట్టుకున్న దరఖాస్తులో మీరు ఎప్పుడూ అందుబాటులో వుండే ఫోను నెంబరు (తల్లి, తండ్రి ఇద్దరిదీ) ఇవ్వాలి. మీరు హాస్టల్ వారితో జరిపే లావాదేవీలన్నీ ఈ దరఖాస్తులో ఇచ్చిన ఫోన్ నెంబర్ల నుండి మాత్రమే జరపాలి.

4) విద్యార్థిని ఏ కారణం చేతనైనా ఇంటికి వెళ్ళవలసి వస్తే వార్డెన్ అనుమతి తప్పనిసరి. తల్లిదండ్రులు / సరంక్షకులు దరఖాస్తులో పొందుపరచిన ఫోన్ నెంబరు నుండి మాత్రమే సంబంధిత వార్డెన్‌కు ఫోన్ చేసి అనుమతి తీసుకొనవలసి వుంటుంది.

5) విద్యార్థిని హాస్టల్ నుండి ఇంటికి వచ్చే సందర్భంలో ఆమె బయలుదేరిన తేదీ, సమయం, అనుమతి పత్రం మీద వ్రాయబడుతుంది. ఇంటికి వచ్చిన పిదప దరఖాస్తులో నమోదు చేసిన ఫోన్ నంబరు నుండి మీ అమ్మాయి ఇంటికి చేరిన సమయం, తేదీ తల్లిగాని తండ్రి గాని మరియు విద్యార్థిని వార్డెన్ గారితో చెప్పవలసి వుంటుంది.

6) అలాగే విద్యార్థిని సెలవుల అనంతరం ఇంటి నుండి బయలుదేరే సమయం, తేదీ తల్లిగాని, తండ్రి గాని మరియు విద్యార్థిని వార్డెన్ గారికి తెలియపరచాలి. వార్డెన్ గారు విద్యార్థిని హాస్టల్‌కు చేరిన పిదప దరఖాస్తులో ఇచ్చిన నెంబరుకు ఫోన్ చేసి విద్యార్థిని హాస్టల్‌కు చేరిన సమయం, తేది తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుంది. ఏదైనా తేడా వుంటే, వెంటనే వ్రాతపూర్వకంగా అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురావడం తల్లిదండ్రుల / సంరక్షకుల బాధ్యత. ఇది విద్యార్థినుల సురక్షితం కోసం తీసుకున్న నిర్ణయం. ప్రస్తుత పరిస్థితులల్లో ముందు జాగ్రత్త చర్యలు తప్పనిసరి అవుతున్నాయి. తల్లిదండ్రులు సహకరించాలి.

7) అత్యవసర పరిస్థితులలో విద్యార్థిని తల్లిదండ్రులు నేరుగా కాలేజీ నుండి తీసుకువెళ్ళవలసి వచ్చిన యెడల లేదా విద్యార్థిని తానుగా కాలేజి నుండి నేరుగా ఇంటికి వెళ్ళవలసి వచ్చిన యెడల ముందుగా వార్డెన్‌కి తప్పక విషయం తెలిపి, అనుమతి పొందవలయును. ఈ అనుమతి తల్లిదండ్రులకు మాత్రమే లభించును. మరలా విద్యార్థిని హాస్టల్‌కు వచ్చేటప్పుడు తల్లిదండ్రులు వెంటరావలసి వుంటుంది.

8) తల్లిదండ్రుల / సంరక్షకుల సమావేశము ఏర్పాటు చేసినప్పుడు తప్పకుండా రావలసి వుంటుంది.

9) విద్యార్థినిని చూడటానికి వచ్చేవారి ఫోటోలు నియమ నిబంధనల పత్రం పై భాగములో అంటించవలెను. వారు అమ్మ, నాన్న, మామయ్య,, అత్తయ్య, అమ్మమ్మ, తాతయ్య ఎవరయినా ఇద్దరివి మాత్రమే అంటించవలెను. ఆ ఇద్దరు మాత్రమే హాస్టల్‌కు అనుమతింపబడుదురు.

10) మీ విద్యార్థిని చదువు ఎలా సాగుతుందో తెలుసుకొనడానికి ఆమె చదివే కళాశాల నుండి ఆమె హాజరు, మార్కుల వివరాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి.

11) మీ అమ్మాయిని చూడటానికి ఆదివారముగాని లేదా పబ్లిక్ సెలవు ప్రకటించిన రోజున గాని నెలకు ఒకసారి మాత్రమే రావలయును. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు అనుమతించబడుదురు.

12) వివాహము అయిన వారికి హాస్టల్‌లో ప్రవేశము లేదు.

13) దరఖాస్తులో ఇచ్చిన ఫోటో, ఫోన్ నెంబరు మార్చవలసి వచ్చిన యెడల ఒక్కసారి మాత్రమే అనుమతించబడును.

14) తల్లిదండ్రులు మరియు విద్యార్థినులు పైన పొందుపరచిన నియమ నిబంధనలు, బాధ్యతలు క్షుణ్ణంగా చదువుకొని, అర్థం చేసుకొని దరఖాస్తు చేసుకొనవలసినదిగా మనవి.

ఎ) 2026-27 విద్యాసంవత్సరం వసతి గృహంలోనికి అడ్మిషన్లు జూన్ 1వ తేది నుండి ప్రారంభించబడును.

బి) ఎవరైనా మధ్యలో వసతి గృహం ఖాళీ చేసి వెళ్ళవలసి వచ్చినచో ముందుగా తెలియపరచవలెను. విద్యార్థినులకు విద్యా లోను బ్యాంకుల ద్వారా ఇప్పించుటకు ఏర్పాటు చేయడమైనది. లోను కావలసిన వారు ఒక నెల ముందుగా వసతి గృహాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవలయును. లోను అతి తక్కువ వడ్డీకి ఇప్పించుటకు ఏర్పాటు చేయడమైనది.

సి) విద్యా సంవత్సరము (ది. 01-06-2026 నుండి ది. 31-03-2027 వరకు) అయిపోయిన తరువాత విద్యార్థినులు EAMCET, ICET, ECET, TOFEL, GRE, GATE మొదలగు క్లాసులకు వెళ్ళవలసి వచ్చినచో వాటికి ప్రత్యేకంగా అనుమతి పొందాలి.

డి) వసతి గృహంలో క్లాసులు ఏదైనా కోర్సులు ఏర్పాటు చేసినచో దానిని ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా వినియోగించుకోవాలి.

ఇ) తల్లి/తండ్రి/సంరక్షకులు ఎవరైనా ఒకరు విద్యార్థినితో కలసి వచ్చి వసతిగృహములో యాజమాన్యం ముందు అప్లికేషన్‌లో సంతకం పెట్టి అప్లికేషన్ సబ్మిట్ చేయాలి.

యఫ్) వసతి గృహంలో విరాళము చెల్లించి మొదటి సంవత్సరం చేరే విద్యార్థులకు గుంటూరు పరిసర ప్రాంతాలలో కాలేజీ సీటు రాని పక్షంలో, అసలు వసతి గృహంలో చేరకుండా ఉన్నచో వారి విరాళము మొత్తాన్ని తిరిగి ఇవ్వబడును.

జి) విద్యార్థినులు, తల్లిదండ్రులు వసతిగృహమునకు విరాళము ఇచ్చేటట్లు అయితే బ్యాంకు స్కానర్ ద్వారా లేదా బ్యాంకు అకౌంటు ద్వారా మాత్రమే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయాలి.

హెచ్) విద్యార్థినులకు టైమ్‌ను బట్టి కెరియర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సులు, ఇవికాకుండా పాలకవర్గం వారు నిర్ణయించిన సమయంలో మన వసతిగృహం గురించి విద్యార్థినుల చదువుల గురించి అత్యవసర మీటింగ్స్ ఏర్పాటు చేయటం జరుగుతుంది.

పైన వివరించిన విద్యార్థిని అభివృద్ధికి తోడ్పడే నియమ నిబంధనలు మరియు తల్లిదండ్రుల బాధ్యతలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని వీటన్నింటికి బద్దులమై ఉంటామని తెలుపుతూ, మా అమ్మాయిని మీ హాస్టల్ నందు మీ సంరక్షణలో ఉంచుటకు మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాము.

**తల్లి / తండ్రి / సంరక్షుడు** **విద్యార్థిని** **పాలకమండలి సభ్యుడు**